క్లుప్తంగా

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

కోస్గి: గర్భిణుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ ఎంపీపీ మధుకర్‌రావు అన్నారు. బుధవారం గుండుమాల్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో గర్భిణీ, బాలింతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే ప్రత్యేక బాలామృతం, పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు బాలామృతం, పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి బాల్‌రాజ్, డాక్టర్ కిష్టమ్మ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పాఠశాల తలుపులు ధ్వంసం



ధన్వాడ: మండలంలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాల గదుల తలుపులను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టారు. తలుపులతో పాటు కొళాయి ఆన్‌ఆఫ్‌లను తొలగించారు. ఈ విషయంపై హెచ్‌ఎం భారతి, సీఆర్‌పీ వెంకట్రాములుతో కలిసి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వంద శాతం సబ్సిడీతో తోటల పెంపకం

దామరగిద్ద: ఉపాధి హామీ పథకం ద్వారా వంద శాతం సబ్సిడీతో పండ్ల తోటలు సాగు చేసుకోవచ్చని ఈజీఎస్ ఏపీఎం రవికుమార్ తెలిపారు. 15 ఏళ్లుగా సబ్సిడీపై తోటలను సాగు చేయని ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్న కారు రైతులు వ్యవసాయ బోరునీటి సదుపాయం కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల రైతులు ఈజీఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు టీఏ, ఎఫ్‌ఏలను సంప్రదించాలని కోరారు.

15 నుంచి యోగా మహోత్సవాలు

మరికల్: మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు యోగా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రామచంద్ర మిషన్ నిర్వాహకులు బుధవారం ప్రకటనలో తెలిపారు. రామచంద్ర మిషన్, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇందులో ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయిస్తున్నట్లు తెలిపారు.

హమాలీలను ప్రభుత్వం ఆదుకోవాలి



ధన్వాడ: హమాలీలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలో జీవో నంబర్ 59 ప్రకారం హమాలీలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, బ్యాంక్ అకౌంట్‌లు, యూనిఫాం, గుర్తింపుకార్డులను మంజూరు చేస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. మృతి చెందిన హమాలీ కుటుంబానికి రూ.10లక్షల బీమా, యజమానుల నుంచి రూ.20లక్షలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భానుచందర్, కతలప్ప, కురుమన్న, బాలస్వామి, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

వీధి కుక్కల తరలింపు



నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలో వీధి కుక్కల స్వైర విహారం చేస్తుండడంతో మున్సిపల్ కమిషనర్ సునీత ఆదేశాల మేరకు బుధవారం కూరగాయల మార్కెట్, సింగార్‌బేస్, బిసి కాలనీ, బ్రాహ్మణ్‌వాడిలో సిబ్బంది కుక్కలను పట్టుకున్నారు. వీటిని డంపింగ్ యార్డుకు తరలించి, అక్కడ పశు వైద్యాధికారులతో సంతానోత్పత్తి కాకుండా టీకాలు, ఆపరేషన్ వంటివి చేస్తున్నట్లు మున్సిపల్ అధికారులు వివరించారు. మరికొన్ని వార్డుల్లో త్వరలో పట్టుకుని తరలిస్తామని అధికారులు తెలిపారు.

గురుకులాల్లో వందశాతం ఉత్తీర్ణత










రాజేశ్, అరుణ్‌కుమార్, శ్రీకాంత్ (9.8) | మణికంఠ (9.0) | మేఘనపాటిల్ 9.7/10 | వాకిటి మైత్రి 9.5 | ఆర్. స్వప్న 9.0 | నందిని (9.8)










భార్గవి (9.7) | ప్రతిభ (9.7) | కె. హారిక 9.5 | జె. శ్రావణ్ 9.3 | అంకిత 9.8 | రిషిక 9.7 | చందు 9.8 | నికేష్ 9.8


కే.ప్రకాష్ 10జీపీఏ


సీమా 9.5 జీపీఏ


ఫలితాలను చూస్తున్న విద్యార్థినులు

మక్తల్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మహాత్మాజ్యోతిరావుపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలల్లో 76 మంది విద్యార్థులకు 70 మంది పాస్ అయ్యారు. రాజేష్, అరుణ్‌కుమార్, శ్రీకాంత్‌లకు 9.8 జీపీఏ సాధించారు. సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలల్లో 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణలయ్యారు. అక్షయ 9.5 జీపీఏ సాధించింది. గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు నవ్యశ్రీ, హరిక, అనుషాలకు 9.5 జీపీఏ సాధించి ప్రతిభ చాటారు. బాలుర ఉన్నత పాఠశాలలో 44 మంది పాస్‌కాగా మణికంఠ 9.0 జీపీఏ సాధించాడు. ప్రభుత్వ పాఠశాలల్లో 59 మంది పాస్ అయ్యారు. మహేష్‌కు 8.5, జక్లేర్ పాఠశాలలో 28 మంది ఉత్తీర్ణులు కాగా భూమికకు 8.5 మార్కులు సాధించారు. బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 87 మంది ఉత్తీర్ణత సాధించగా సునీతకు 8.8 జీపీఏ సాధించి మొదటి స్థానంలో నిలిచింది. కర్ని జెడ్పీహెచ్‌ఎస్‌లో 34 మంది పాస్ అయ్యారు. త్రివేణి 9.0 మార్కులు సాధించింది. మంతన్‌గోడ్ పాఠశాలల్లో 44 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ప్రదీప్‌కు 9.5 జీపీఏతో ముందంజలో ఉన్నారు. గుడిగండ్లల్లో 13 మంది పాస్ అయ్యారు. ఐశ్వర్యకు 8.7, అఖల 8.3 మార్కులు సాధించారు. అనుగోండల్లో 15 పాస్ అయ్యారు. హారతి 8.3 జీపీఏతో ప్రతిభ చాటారు.

కస్తూర్బాలో వందశాతం ఉత్తీర్ణత..

కృష్ణా: పదో తరగతి ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థులు వరుసగా రెండోసారి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మేఘనపాటిల్ 9.7 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. కృష్ణా ఉన్నత పాఠశాలలో 97 శాతం, కున్సి ఉన్నత పాఠశాల 92 శాతం, ముడుమాల్ 54 శాతం, గుడెబల్లూర్ 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

మాగనూర్: మండలంలో మొత్తం మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఉండగా అందులో 262 మంది విద్యార్థులకు 175 మంది ఉతీర్ణత సాధించారు. మండలం మొత్తం 66.79% శాతం ఉత్తీర్ణులయ్యారు. మండల టాపర్‌గా వడ్వాట్ పాఠశాలకు చెందిన వాకిటి మైత్రి 9.5, ద్వితీయ స్థానంలో మాగనూర్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఆర్. స్వప్న 9.0 నిలిచారు.

ఊట్కూర్: పదోతరగతి పరీక్షల్లో (టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఎస్) గురుకుల పాఠశాల విద్యార్థులు నందిని 9.8 మార్కులు సాధించి మండల టాపర్‌గా, భర్గవి 9.7,ప్రతిభ 9.7 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. పులిమామిడి కేజీబీవీలో 100 శాతం ఉత్తీర్ణులయ్యారు. మండలంలో 542 మంది విద్యార్థులకు గాను 446 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఊట్కూర్ బాలుర ఉన్నత పాఠశాలలో 50, ఉర్దూ మీడియంలో 18, బాలికల ఉన్నత పాఠశాలలో 48, పులిమామిడిలో 29 మంది, పెద్దజట్రంలో 38, బిజ్వార్‌లో 36, చిన్నపొర్లలో 94, ఉర్దూ మీడియంలో 10,(టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఎస్) గురుకుల పాఠశాలలో 68,. ఊట్కూర్ ఉన్నత పాఠశాలలో మహేశ్ 9.2, చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో కవిత 9.2, శిరీష 9.2,(టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఎస్) గురుకుల పాఠశాలలో పూజిత 9.2, శిరీష 9.2, పులిమామిడి కేజీబీవీలో కవేరి 9.0, అంకిత 9.0, మార్కులు సాధించారు.

మద్దూరు: మండల వ్యాప్తంగా 825 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్ష వ్రాయగా అందులో 427 మంది ఉత్తీర్ణత సాధించారు. మద్దూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల చెందిన విద్యార్థిని కె. హారిక 9.5 జీపీఏ సాధించింది. అలాగే మద్దూరు బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన జె. శ్రావణ్ 9.3 జీపీఏ, నిడ్జింత ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. అంజన, జ్యోతిలు 9.2 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

నర్వ: మండలంలోని పాథర్వేడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణులయ్యారు. మండలంలో మొత్తం ఐదు ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ పాఠశాలలుండగా పాథర్వేడ్ ఇంగ్లీష్‌మీడియం విద్యార్థి య. సాయికుమార్(9.2), మురళి (9.0) జీపీఏ సాధించారు. జెడ్పీహెచ్‌ఎస్ ఉందేకోడ్ 79 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ పాథర్వేడ్ ఇంగ్లీష్ మీడియం 100 శాతం, తెలుగు మీడియం 78, జెడ్పీహెచ్‌ఎస్ నర్వ తెలుగు మాధ్యమం 87.9 శాతం, ఇంగ్లీష్ మీడియం 84 శాతం ఉత్తీర్ణత సాధించారు. జెడ్పీహెచ్‌ఎస్ పెద్దకడ్మూర్ తెలుగు మీడియం 55 శాతం, ఆంగ్ల మాధ్యమం 65 శాతం, జెడ్పీహెచ్‌ఎస్ కల్వాల్ 65.38 శాతం, కేజీబీవీ నర్వ 86 శాతం సాధించారు.

కోస్గి: పట్టణంలోని వేద పాఠశాల విద్యార్థులకు 10 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. జె. వైష్ణవి, సాయి శివాణిలకు 10/10 జీపీఏ సాధించారు.

93.46 శాతం ఉత్తీర్ణత...

దామరగిద్ద: మండలంలోని ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, ఎస్సీ గురుకుల పాఠశాలలో 566 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 529 మంది ఉత్తీర్ణులయ్యారు. దామరగిద్ద, కాన్‌కుర్తి ఇంగ్లిష్ మీడియంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో గురుకుల పాఠశాలకు చెందిన చందు, నికేష్ నాయక్ 9.8 జీపీఏతో మండల టాపర్లుగా నిలిచారు.

గిరిజన గురుకుల విద్యార్థి ప్రతిభ

ధన్వాడ: మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థి ప్రకాష్ 10జీపీఏ సాధించాడు. పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. మొత్తం 95శాతం ఉత్తీర్ణులయ్యారు. ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలలో సీమా 9.5 జీపీఏ సాధించగా, మొత్తం 60.6శాతం ఉత్తీర్ణులయ్యారు. మోడల్ పాఠశాలలో బొబ్బిలి అశ్విని 9.5 జీపీఏ సాధించగా, మొత్తం 69శాతం ఉత్తీర్ణులయ్యారు. కస్తూర్బా గాంధీ పాఠశాల 57శాతం విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. గున్ముక్ల ఉన్నత పాఠశాలలో 19మంది విద్యార్థులు పరీక్ష రాయగా 9 మంది మాత్రమే పాసయ్యారు.

మరిన్ని విజయాలు సాధించాలి..

మరికల్: పదో తరగతి ఫలితలో పది జీపీఏ సాధించిన నలుగురు విద్యార్థులు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సురేఖ, ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రతిభ ఉన్నత పాఠశాలకు చెందిన కె. వైష్ణవి, రాహుల్, నికిల్, బి.వైష్ణవి పది జీపీఏ సాధించడంతో బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను వారు అభినందించారు.

'పది' ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ..

మరికల్: మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల్లో 77 మంది పరీక్షలు వ్రాయగా 73 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో అంకిత 9.8, రిషిక 9.7 జీపీఏ సాధించారు. బాలుర ఉన్నత పాఠశాల్లో 143 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 97 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో అరవింద్ 9.2, నందిని 9.2, శివకుమార్ 9.2 జీపీఏ సాధించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో 48 మంది పరీక్షలు రాయగా 43 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో మౌనిక 9.2 జీపీఏ సాధించింది. బాలికల ఉన్నత పాఠశాల్లో 44 మంది విద్యార్థులకు 24 మంది ఉత్తీర్ణులయ్యారు. కన్మనూర్ ఉన్నత పాఠశాలలో 48 మంది విద్యార్థులకు గాను 40 మంది ఉత్తీర్ణులయ్యారు.

సైబర్ మోసానికి గురైతే ఫిర్యాదు చేయండి

నారాయణపేట: సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ సమాచారం ఇవ్వాలని పట్టణ ఏఎస్ఐ ఆంజనేయులు సూచించారు. మండలంలోని సింగారంలో పోలీస్ కళాజాతా ఆధ్వర్యంలో గ్రామస్తులకు సామాజిక అంశాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనార్థాలు, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీటీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాలపై పాటల రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మల్లికార్జున్, రవికాంత్, సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



మరికల్: ఈతకు వెళ్లి మృతి చెందిన బాలికల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. బుధవారం రాకొండ, పాతర్‌చేడ్‌లో బాధిత కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. వాగులో నీళ్లు సమాంతరంగా ఉంటాయనే ఆలోచనతోనే ఇసుక గుంతలను గమనించకుండా బాలికలు నీళ్లలోకి వెళ్లి మృతి చెందడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో హన్మంతు, రవి, వెంకటేష్, అశోక్, శ్రీను, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కోటకొండను మండలంగా ప్రకటించాలి



నారాయణపేట: నారాయణపేట మండలంలోని కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో కోటకొండ మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను బీజేపీ నాయకుడు నాగూరావు నామాజీ ప్రారంభించారు. వీరికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, కుంభం శివకుమార్‌రెడ్డి మద్దతు తెలిపారు. అన్ని రకాల సౌకర్యాలు కలిగిన కోటకొండను తక్షణమే మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రకటించని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

బీసీ కులగణన చేయడంలో విఫలం


మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్

నారాయణపేట టౌన్: కేంద ప్రభుత్వం బీసీ కుల గణన చేపడతామని హామీ ఇచ్చి మాట తప్పిందని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ విమర్శించారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 7 నుంచి 21 వరకు తొలి విడత కులగణన నిర్వహించిందని, రెండో విడత ఏప్రిల్ 15 నుంచి మే 15వ తేదీ వరకు చేపడతారన్నారు. రాష్ట్ర పరిధిలో బీసీ కులగణన చేపట్టి సంఖ్యను బహిర్గతం చేయాలని ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ముందుకు రావడం హర్షణీయమన్నారు. బీసీ జనాభా లెక్కలు బయటికి వస్తే రాజకీయంగా హక్కులను కాలరాసిన విషయం బహిర్గతమవుతుందని, బీసీ వ్యతిరేక శక్తులు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసి కులగణనను అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. బీసీ హక్కుల పోరాటంలో భాగస్వాములై వ్యతిరేక పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జీవీ రావు, వెంకటేష్ యాదవ్, వెంకటేష్, వీరప్ప, బాలరాజ్, రాములు, నాగయ్య పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ఆత్మకూర్: మున్సిపాలిటీ అభివృద్ధిలో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వర్కర్లకు జీతాలు, శానిటేషన్‌కు సంబంధించిన నిధుల విడుదల, ఇతర అభివృద్ధి పనులపై తీర్మానాలు ప్రవేశపెట్టారు. పట్టణంలో రోడ్డు డివైడర్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, రోడ్డుకు ఇరువైపులా సీసీరోడ్ల నిర్మాణ పనులు వారం రోజుల్లోగా ప్రారంభిస్తామని సభ తెలిపారు. స్థానికులు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం ఇక్కడ కమిషనర్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన బీఎస్‌కే రమేష్‌ను, నూతన బాధ్యతలు చేపట్టిన నాగరాజును పూలమాలలు, శాలువాలో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెన్నయ్య, అశ్విన్ కుమార్, మహేశ్వరి, పోషన్న, నాగలక్ష్మి, మండ్లరామకృష్ణ, తబస్సూంమోసీన్, కోఆప్షన్ సభ్యులు రియాజ్‌అలీ, కిషన్‌చంద్, షాహీన్‌బేగం, జ్యోతి మల్లేష్, సిబ్బంది ఉన్నారు.

కమిషనర్‌ను సన్మానించిన తహసీల్దార్

ఆత్మకూర్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టి బదిలీపై వెళ్తున్న బీఎస్‌కే రమేష్‌ను తహసీల్దార్ సింధూజ పూలమాల, శాలువాతో సన్మానించారు. ఆత్మకూర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరిని భాగస్వామ్యం చేస్తూ ముందుకుకెళ్లారని అభినందించారు.

వైభవంగా సామూహిక ఉపనయనాలు


సాముహిక ఉపనయనం చేసుకుంటున్న చిన్నారులు

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని అంబ భవాని మందిర్ ఆవరణలో బుధవారం సాముహిక ఉపనయన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మందిరంలో ప్రత్యేక పూజలు చేపట్టి అనంతరం వేద మంత్రోచ్చరణాల మధ్య హోమం చేపట్టి చిన్నారులకు సాముహికంగా ఉపనయనాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణ రావు, బాలప్ప, నందు నామాజీ, కమాలపూర్ నాగూరావు, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా హేమరెడ్డి మల్లమ్మ జయంతి

కృష్ణా: మండల కేంద్రంలోని క్షీరాలింగేశ్వర ఆలయంలో బుధవారం హేమరెడ్డి మల్లమ్మ జయంతిని రెడ్డి కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా శివరాజ్‌పాటిల్ మాట్లాడుతూ హేమరెడ్డి మల్లమ్మ చిన్నప్పటి నుంచే శివభక్తితో ఎన్నో అద్భుతాలు చేసిందని గుర్తు చేశారు. ఎంతోమంది పేదలకు ఆర్థికసాయం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గురుప్రసాద్, మల్‌రెడ్డి, హన్మంత్‌రాయగౌడ, సిద్ధురెడ్డి, ఈశప్పగౌడ, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం లోపం రావొద్దు

ధన్వాడ: వేసవిలో చిన్నారులపై తల్లితండ్రులు శ్రద్ధ చూపి పౌష్టికాహార లోపం రాకుండా చూసుకోవాలని సూపర్‌వైజర్ వెంకటకమలాదేవి, ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల తల్లితండ్రులు సమావేశం నిర్వహించారు. చిన్నరులకు అంగన్‌వాడీ కేంద్రంలో అందించే ఆహారం తినిపించాలని సూచించారు.

కార్యదర్శుల డిమాండ్లు పరిష్కరించాలి

నారాయణపేట టౌన్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట 13వ రోజు బుధవారం నిరవధిక సమ్మె చేపడుతున్న పంచాయతీ కార్యదర్శులకు బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. నాగురావు నామాజి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సత్యయాదవ్, సాయిబన్న, చిన్న రఘు, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు

మాగనూర్: మండలంలోని నేరడగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య శిబిరాల వద్ద కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో



భారీగా తరలివస్తున్న ధాన్యం


మిల్లు వద్ద వరుస క్రమంలో నిలిచిన ధాన్యం ట్రాక్టర్లు

మరికల్: యాసంగి కోతలు ముమ్మరంగా సాగడంతో ధాన్యాన్ని రైతులు తేమశాతం ప్రకారం మిల్లులకు తరలిస్తున్నారు. మండలంలో రెండు మిల్లులను కేటాయించగా ఇప్పటికే రైతుల నుండి 50 శాతం ధాన్యం వచ్చింది. ఒకేసారి ధాన్యం ట్రాక్టర్లు, లారీలు రావడంతో జాతీయ రహదారిపై గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్కో ధాన్యం ట్రాక్టర్‌ను అన్‌లోడ్ చేయడం కోసం దాదాపు 3 గంటల సమయం పడుతుందని రైతులు తెలిపారు. కూలీల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే తాలు, తేమశాతం పేరుతో ఎక్కువగా కటింగ్ చేసి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

ఘనంగా ఎల్లమ్మ బండారు ఉత్సవం


ఉత్సవంలో పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

నర్వ: మండలంలో వాల్మీకి బోయలు నిర్వహించిన ఎల్లమ్మ బండారు ఉత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వాల్మీకి బోయలు పసుపు బండారును చల్లుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మన్న, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మండ్ల చిన్నయ్య, బీఆర్ఎస్ నాయకులు దండు అయ్యప్ప, గడ్డం నర్సిములు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువులో కంప చెట్ల తొలగింపు

ధన్వాడ: మండల మత్స్యపారిశ్రామిక సహకరం సంఘం నిధులతో మండల కేంద్రంలోని పెద్ద చెరువులో కంప చెట్లను తొలగించే పనులను బుధవారం ప్రారంభించారు. అధ్యక్షుడు నర్సింహులునాయుడు మాట్లాడుతూ పెద్ద చెరువులో కంపచెట్లు అధికంగా పెరగడంతో చేపలు పట్టేందుకు వలలు వస్తే తెగిపోతున్నాయని తెలిపారు. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించలేదని, అందుకే సంఘం నిధులతో పనులు ప్రారంభించామని తెలిపారు.


పనులను ప్రారంభిస్తున్న సంఘం సభ్యులు

తాగునీటికి శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే


వెన్నాచేడ్‌లో గ్రంథాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

గండేడ్: గ్రామాల్లో తాగునీరు, కరెంటు సమస్యలకు బీఆర్ఎస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. కప్లాపూర్, గోవిందపల్లి, రంగారెడ్డిపల్లి, వెన్నాచేడ్, జక్లపల్లి, జిన్నారం, జిన్నారం తండాల్లో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన పర్యటించారు. వెన్నాచేడ్‌లో గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. కప్లాపూర్‌లో గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం సీసీ రోడ్లు, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రెడ్డిపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని, గండేడ్ నుంచి బల్సూర్‌గొండ వరకు బీటీ రోడ్డును వారం రోజుల్లో పూర్తి చేయిస్తామని, వెన్నచేడ్‌లో నూతన సబ్‌సెంటర్, గ్రంథాలయం తదితరాల ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.